RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 191 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 03 జూన్ 2025

## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం





- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్య మైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్ల డించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించు కున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే

వివరాలు 2లో

## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు



**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్ 02:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా

వివరాలు 2లో

## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

### - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వ రం కమిషన్ అంగీకరించింది. అయితే, మరో వైపు, ఇవాళ తెలంగాణ భవన్‌లో

వివరాలు 2లో

## అభివృద్ధిలో కెసిఆర్..
## అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తాన న్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు

వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

### - హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో

వివరాలు 2లో

## హరీష్ రావును కలవాల్సిన
# అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువు లు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పిం చారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయి ందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భు తంగా అభివృద్ధి చెందుతుంటే..

వివరాలు 2లో




## ఆగస్ట్ 15 నాటికి
# భూ సమస్యలు పరిష్కారం

- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**అక్షర వేదం/జనగామ,జూన్2:** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నా మన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో

## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** హైదరాబాద్ లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హస్సెట్ దేరేజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్డా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్ల జో అచ్చిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మం త్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:** తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.



## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్–2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్దాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి–బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి–బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావే శంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు.హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సెటైర్లు వేస్తూ – 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ– చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈటెల బిజెపిలో ఉన్నట్లు పార్టీ నాయకులే గుర్తించరు

### • ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్2:**మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఇంటి లోపల ఈటల రాజేందర్ రెడ్డి అని.. గేటు– బయటకు రాగానే ఓబీసీ నాయకుడు అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టానని ఈటల రాజేందర్ చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆయన 24 గంటలు బీఆర్ఎస్ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. ఈటల రాజేందర్ బీజేపీలో ఉన్న విషయం ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కన్ఫ్యూజ్ పొలిటీ–షన్ ఈటల రాజేందర్ అని ఆయన అభివర్ణించారు. లెఫ్ట్ వింగ్‌లో ఉన్న ఈటల రాజేందర్.. పార్టీ అధ్యక్ష పదవి కోసం రైట్ వింగ్‌లోకి వెళ్లారని గుర్తు చేశారు. ఏ పదవి రాకపోవడంతో.. తమ పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలను విమర్శించవద్దని ఈ సందర్భంగా ఈటలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి అయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.. బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అంటున్నారని.. కానీ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. నాడు సోనియాగాంధీ ఈ రాష్ట్రం ఇవ్వబట్టే నేడు ఆవిర్భావ సభలు జరుగుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంగ్లాడ్ మిస్ మ్యాగీని సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ, కార్పొరేషన్ చైర్మన్లు ఇబ్బంది పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు అంటు–న్నారని చెప్పారు. మీ వద్ద వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వాన్ని బద్నం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా మాట్లాడించారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఆమె కుటు–ంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆమె ఇంగ్లాడ్ వెళ్ల వలసి వచ్చిందని చెబుతున్నారన్నారు. దేశంలోనే కేసీఆర్ త్యాగాలు చేసిన నేతగా హరీశ్ రావు అభివర్ణిస్తున్నారని చెప్పారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని అధికారాన్ని పదేళ్లు అనుభవించారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. అధికారుల లిస్ట్.. రెడ్ బుక్‌లో నమోదు చేస్తానని హరీష్ రావు అంటు–న్నాడన్నారు. అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్ అని విమర్శించారు. సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఎక్కడ నుంచి అయినా సమీక్ష చేస్తారని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు అడవుల్లోనైన ఆయన సమీక్ష చేస్తారన్నారు. మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాడు. కానీ గత పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికిపోతుందన్నారు. అమెరికాలో నల్ల ధనాన్ని ఖర్చు పెడితే మీ నాయన అధికారంలోకి రాడంటూ కేటీ–ఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చురకలంటించారు.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె–క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందు తుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమ ర్శిస్తారు. ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారం లోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### • అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర వేదం/సిద్దిపేట,జూన్2:** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ– అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు– చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు–న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

**అక్షర వేదం/రాయికల్ జూన్ 02:** ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్,తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు.అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి,సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బందిలు పాల్గొన్నారు.

## మంచిర్యాల కలెక్టరేట్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**అక్షర వేదం/మంచిర్యాల్ జూన్ 02:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ వినోద్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీఎఫ్ఓ, ఇతర శాఖలకు చెందిన అధికారులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తల కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో తెలంగాణ దినోత్సవ కార్యక్రమం



**అక్షర వేదం/జైపూర్:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రెటరీ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫయాజ్, జైపూర్ ఎంఆర్ఓ వనజ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ,ఎంఆర్ఓ ఆఫీసు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అదుపుతప్పి బొగ్గు టిప్పర్ బోల్తా

**అక్షర వేదం/కాటారం, మే 2:** మండలం కేంద్రం ధన్వాడ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై బొగ్గు టిప్పర్ సోమవారం అదుపు తప్పి బోల్తా పడింది. మల్హర్ మండలం తాడిచెర్ల ఓసీపీ నుంచి భూపాలపల్లికి బొగ్గుతో వెళ్తున్న టిప్పర్ కిష్టంపేట స్టేజి సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కారును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అవడంతో 108లో భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం, ఓవర్ లోడు వల్లనే ప్రమాదం జరిగినట్లు అక్కడ ఉన్నవారు తెలిపారు.



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిన కెసిఆర్ : అదే బాటలో కాంగ్రెస్

**● సామజిక తెలంగాణ సాధనకు మరో పోరాటం :**

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్**



**హైదరాబాద్, జూన్ 02 (అక్షర వేదం) :** తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కాడని, నేడు అధికారంలోఉన్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఖజానా ఖాళీ పేరుతో అదే బాటలో నడుస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నీళ్లు, నిధులు, నియామకాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకున్నా10 ఏళ్ళు గారడీ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే చేస్తే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సోమవారం లిబర్టీలోని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ దిద్ది సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతూ తెలంగాణ ఏ ఒక్కరి వల్లో రాలేదని, ఎందరో ప్రాణ త్యాగాలతో వచ్చిందని, రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్ళు పూర్తి కావస్తున్నా ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోవడం దారుణమన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు సామజిక న్యాయం సక్రమంగా అమలుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణాత్మకంగా ప్రజలకు దగ్గరై పనిచేయాలని సూచిస్తూ, లేకుంటే సామజిక తెలంగాణ సాధనకు మరో పోరాటం చేస్తామని డాక్టర్ దిద్ది సుధాకర్ హెచ్చరించారు. ఆప్ నేతలు విజయ్ మల్లంగి, అజీమ్ బైగ్, డా.లక్ష్య నాయుడు, షాబాజ్,? సుధరాణి, రాకేష్ రెడ్డి, లియాఖత్ ఖాన్, రాకేష్ సింగ్, భాస్కర్, ఆహాసాన్. ఎస్.ఎన్.రెడ్డి, రమ్య గౌడ్, రాకేష్, పవర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**● 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభోత్సవ**

**కార్యక్రమం కమిషనర్ ఏ శైలజ.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో స్పెషల్ ఆఫీసర్ ఎస్.పంకజ జెండా ఆవిష్కరించడం జరిగినది. అనంతరం మున్సిపల్ అధికారులు,సిబ్బంది, ప్రజా ప్రతి నిధులు, విద్యార్థులు మరియు నగర ప్రజలతో ఎస్. ఎస్. ఎస్. గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం తెలంగాణ ప్రభుత్వం మరియు కమీషనర్ , డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సంయుక్తముగా తేది :02 జూన్ నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు 100 రోజుల కార్యక్రమము ప్రారంభించడం జరిగినది. అనంతరం ఈ ప్రణాళిక పై అవగాహన మరియు ఉద్దేశంను ప్రత్యేక అధికారి పంకజ వివరించడం జరిగినది. అదే విధముగా కమీషనర్ ఎ. శైలజా మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్ మరియు విభాగముల సమన్వయముతో 100 రోజుల ప్రణాళిక ను విజయవంతం చేయాలనీ కోరారు. లక్ష్మి నగర్ పార్క్ నందు వనమహోత్సవం కార్యక్రమంలో భాగముగా చెట్లను నాటడం జరిగినది.ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారి ఎస్. పంకజ, కమీషనర్ శైలజ, బోడుప్పల్ నగర పాలక సంస్థ ప్రజా ప్రతినిధులు, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామసుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, జూన్ 02:** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం పిర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు నేతృత్వంలో, మున్సిపల్ సిబ్బంది సమష్టి కృషితో ఘనంగా నిర్వహించరూ.ముఖ్య అతిథిగా మాజీ మేయర్ అమర్ సింగ్ పాల్గొని,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రాముఖ్యత, సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను,అలుపెరగని పోరాటాలను స్మరించుకుంటూ,రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వయం సేవక సంఘాలు, సీనియర్ సిటిజెన్స్ మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అర్హులైన వారికి అందజేశారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వర్ రావు, ఇతర విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మేళలో విశేష స్పందన



**అక్షర వేదం/రాయికల్ జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని, పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాగి జావ,జొన్న జావ,మినప వడలు,పచ్చళ్ళు,చీరలు,మగ్గం వర్క్ బ్లౌజ్ పీసెస్,జనరల్ స్టోర్ ఉత్పత్తులు వంటి అనేక వస్తువులు ప్రదర్శించబడ్డాయి.ఈ మేళ ద్వారా మహిళల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే ఉత్పత్తులకు విస్తృతమైన ప్రాధాన్యత లభించింది.స్థానిక ప్రజలు పాల్గొని ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, తాజా మాజీ కౌన్సిలర్ మ్యాకల కాంతారావు,మాజీ కో–ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు,మున్సిపల్ మేనేజర్ వెంకటి,మెప్మా టిఎంసి శరణ్య,మెప్మా ఆర్పీలు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, జూన్ 02:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ జెండాను ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది,నాయకులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగం, ఉద్యమ నేత కేసిఆర్ అకుంఠిత దీక్ష సాహసం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్, నిర్మల, ప్రభు,సతీష్,శంకర్ గౌడ్,కిరణ్,సావిత్రి, సరస్వతి,వాణి, కళ్యాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ బెల్ట్ ఏరియా లారీ యజమానుల రిలే నిరాహార దీక్షలు

**● కోల్ బెల్ట్ ఏరియా పరిధిలో స్థానికంగా ఉన్న లారీలకు మాత్రమే లోడింగ్ ఇవ్వాలి**

**● అసోసియేషన్ నిర్ణయించిన కిరాయి మాత్రమే చెల్లించాలి**

**● ఇతర రాష్ట్రాల లారీలు తెప్పించి స్థానికంగా ఉన్న లారీ ఓనర్ల పొట్టగొడుతారా**



**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 2:** మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ తీగల్పాడు గోదాం వద్ద కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యజమానుల ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.ఇక్కడ స్థానికంగా ఉండే లారీ యజమానుల పొట్ట కొట్టడానికి సిసిఐ గోదాం వాళ్లు తమిళనాడు,కేరళ రాష్ట్రాల నుండి తక్కువ కిరాయిలకు లారీలను తెప్పించి ఇక్కడ లోడింగ్ చేపియడం వల్ల మా లారీ యజమానుల బ్రతుకులు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వందల మంది లారీ యజమానుల కుటుంబాలు లారీల మీద ఆధారపడి జీవిస్తున్నామని, మా లారీలు నడవనీయకపోతే మా పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సీసీఐ వాళు స్పందించి మా లారీలు లోడింగ్ చేసేలా చర్య తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో బిల్డింగ్ పై నుండి పడ్డ వ్యక్తి మృతి.!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్02:** గోదావరిఖని మార్కండేయ కాలనీ రాజేష్ టాకీస్ వద్దగల బిల్డింగ్ గోడకు ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్స్ ఫైన్ బోర్డ్ లను పెట్టుటకు బుధవారం బిల్డింగ్ మొదటి అంతస్తు ఎక్కి వాటిని పెట్టుచుండగా ప్రమాదవశాత్తు ఆ బిల్డింగ్ పక్కనే ఉన్న కరెంటు వైర్లు తాకి యోలగం తిరుమలేష్ బిల్డింగ్ పై నుండి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయమై, శరీరం అంత కాలిపోయింది. వెంటనే అతనిని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతున్న తిరుమలేష్ ఆదివారం రాత్రి మరణించాడని డాక్టర్లను నిర్ధారించారు. మృతుడి తమ్ముడు యోలగం పాండురంగం ఫిర్యాదు మేరకు సోమవారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# అమరుల ఆశయ సాధన కోసం ప్రభుత్వం కృషి: ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్02:** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయ సాధన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం గోదావరిఖనిలోని జీఎం ఆఫీస్ మూలమలుపు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం, కాకా వెంకటస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షల మేరకు పాలన కొనసాగుతుందన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలను మోసం చేసి, ప్రజా ధనం దుర్వినియోగం చేసిందని తెలిపారు. దివంగత నేత కాకా వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు. అలాగే తండ్రి జి.వివేక్ వెంకటస్వామి కూడా ఎంపీగా ఉన్న సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రైలురోకో చేసి జైలుకు వెళ్ళారని, పార్లమెంటులో ధర్నా చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి కాకాతో పాటు నాన్నకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.మల్లికార్జున్, పాకాల గోవర్ధన్ రెడ్డి, కామ విజయ్, మల్లేష్ యాదవ్, జీన్స్, సంజీవ్, నర్సింగ్ దొర, జావిద్, గడ్డం మధు, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 2:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్‌లో జరుగుతున్న 39వ తెలం గాణ రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ - 2025 పోటీలలో కోరుట్ల పట్టణానికి చెంది న యువకుడు ఎం.డి ఖాజా సుబ హుద్దీన్ కాంస్య పతకాన్ని గెలుచు కుని జిల్లా పేరు ప్రఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ప్రతిఫలింపజేశారు. మా ర్చి 2 2025న జరిగిన జిల్లా స్థా యి తైక్వాండో పోటీలలో ఖాజా సు బహుద్దీన్ బంగారు పతకం సాధిం చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందారు.అనంతరం ఈ నెల 1 తారీఖు న జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభావంతమైన ప్రదర్శనతో తన ప్రత్యర్థులను కం గారు పట్టించి కాంస్య పతకాన్ని సా ధించారు.ఇంతేకాకుండా ఆయన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలలో కూడా బంగారు ప తకం సాధించి మరోసారి తన ప్రతి భను చాటుకున్నారు.అటువంటి అద్భుత విజయాల ద్వారా కోరుట్ల పట్టణానికి గౌరవం తీసుకువచ్చిన ఖాజా సుబహుద్దీన్‌కు పట్టణ ప్రజ లు, క్రీడాభిమానులు,ప్రముఖులు హృదయపూర్వకంగా అభినంద నలు తెలియజేశారు.

# జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ ది నోత్సవాన్ని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించడం జరిగినది.ఇట్టి కార్యక్ర మంలో భాగంగా మున్సిపల్ కమి షనర్ టీ. మోహన్ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేయడం జరిగి నది.అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రే షన్, తెలంగాణఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినో త్సవాన్ని పురస్కరించుకొని రా ష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగంగా మున్సిపల్ పా రిశుద్ధ్య కార్మికులకు అందరికి నూ తన ఆప్రాన్ లను పంపిణీ చేసి అ లాగే మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్పీలు,పుర ప్రముఖులు మరి యు పట్టణ ప్రజలు అందరితో క లిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కమిష నర్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్ర ణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయిం చడం జరిగినది.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 2:** మెట్టుపల్లి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని కాం గ్రెస్ పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా తె లంగాణ ఆవిర్భావ దినోత్సవా న్ని జరిపారు. ఈ సందర్భంగా తెలంగా ణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అ ని తెలంగాణ ప్రజలు ఎన్నడూ మ ర్చిపోరని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తి ప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి ల క్ష్మణ్ ,చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, పుదారి నర్సాగౌడ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, పన్నాల మాధవరెడ్డి ,ఎర్రోళ్ల హను మాన్లు, యామ రాజయ్య ,తొగిడి అంజయ్య, ఆడెపు రమణ, షకీల్, షేక్ మామ, జాకీర్, మహేందర్ జా జాల రాజగోపాల్ ,చరణ్ సింగ్ , పుల్ల రాజా గౌడ్, మొకీమ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం..

- అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం..
- అమరవీరుల త్యాగాలు మరువలేనివి: పెద్దపల్లి ఎమ్మెల్యే



**అక్షర వేదం/పెద్దపల్లి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.మొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు సోమవారం నివాళులు అర్పించడం ఎంతో అవసరమని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు,మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్.ఎస్.హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్పీలు,ఓబీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పట్టణ తొమ్మిది కుల సంఘాల టౌన్ కమిటీ ఎన్నిక



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 2:** మెట్ పల్లి పట్టణం లో తొమ్మిది సం ఘాలు ఇంద్ర నగర్ మాల సంఘం, ఇంద్రనగర్ రెండు మాల సంఘం , ఇం ద్రనగర్ మూడు మాల సంఘం, బంటు పేట మాల సంఘం, ఆదర్శ నగర్ మాల సంఘం, అంబేద్కర్ మాల సంఘం, రే గుంట ఒకటో మాల సంఘం రేగుంటా రెండో మాల సంఘం ,ఆర పేట మాల సంఘం,వెంకట్రావుపేట్ మాల సంఘం, తొ మ్మిది సంఘాలు సంఘ పెద్ద మను షులు మరియు సభ్యులు కూర్చుని మె ట్ పల్లి పట్టణ సంగం 9 సంఘాలు కలిపి ఒక దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకొని ఇందులో కమి టీ వేయబడినది అలాగే ఎలక్షన్ ఏకగ్రీవ ఎన్నుకోబడినది అధ్య క్షునిగా దాసరి బాబు,గౌరవ అధ్యక్షులు మే కల హన్నాడ్లు,రాచమల్ల సురేష్, పొ ట్ట రాజేశ్వర్,ఉపాధ్యక్షులు బక్కూరి మ ధు,మేకల సాగర్ ,పట్నం శేఖర్,ప్రధాన కార్యదర్శిగా బిట్లుగు కార్తీక్,క్యాషియర్ కావాలి బాలకి షన్ కార్యదర్శులు మేకల వెంకటేష్, కారం మారుతి,తాండ్ర రామ చందర్ ,బాల్క రవీందర్ ,సోమిడి శ్యా మ్ ,గోరుమంతుల మారుతి, సోమడి రా జన్న,అమ్ముల ప్రవీణ్ , గుమ్మడి వినోద్, ఏకగ్రీవంగా ఎన్ను కోబడ్డారు.సీనియర్ నుండి జూనియర్ల వరకు అందరూ ఒకే తాటి పైకి వచ్చి ఎలాంటి వర్గపోరులు, నాయకత్వపోరులు లేకుండా మాలల ఐ క్యత అనే నినాదాన్ని అన్ని గ్రామాలకు చేరవేసి అన్నిగ్రామాల మాలసంఘాల బాధ్యతగా కార్యక్ర మాన్ని నిర్వహించా లని తీర్మానం చేశారు.

# యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాడదాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**అక్షర వేదం/కోరుట్ల జూన్2:** జనాభా ప్రాతి పదికన న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కులు సాధించుకునేల యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాడదా మనియాదవ సంఘం అడహాక్ క మిటీ జగిత్యాల జి ల్లా అధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం తి మ్మాపూర్ గ్రామ మల్లన్న దేవాలయ ఆ వరణలో జరిగిన యాదవ సంఘ సమా వేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యా దరవేని రామంజనేయులు యాదవ్, అంకం శంకర్ యాదవ్,లతో కలిసి పాల్గొ ని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపే తం,సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధ న తదితర విషయాలు చర్చించారు. అ నంతరం తిమ్మా పూర్ గ్రామ యాదవ సంఘ సభ్యు లు మొత్తం 24 మంది స భ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ యాద వ సంఘ పెద్ద మనుషులు,సభ్యులు, అందుగుల రమేష్, ముక్కెర వెంకట రా జం,ముక్కెర సతీష్,ముక్కెర అశోక్, బ ర్కం శ్రీనివాస్,ముక్కెర శ్రీనివాస్,కట్ట మ నోహర్,ముక్కెర శ్రీకాంత్,చెన్నవేని అని ల్ సంఘ సభ్యులు పాల్గొ న్నారు





# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**అక్షర వేదం/జగిత్యాల జూన్ 2:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలు లో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపి నారు.దీని ప్రకారం పోలీసు అధికా రుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసన లు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్ట రాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి వి షయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్ర మిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# కోర్టు ఆవరణలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల జూన్2:** ప్రత్యేక తెలంగాణతోనే పోరాడి సా ధించుకున్న రాష్ట్రం క్రమ,క్రమంగా అభివృద్ధి చెందుతోందని సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అ న్నారు.11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో సోమవారం ఆ యన జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ,ప్రత్యేక తెలం గాణ వల్లే కొత్త జిల్లాలు ఏర్పడ్డ యని,కొత్త జిల్లాల వల్లే జిల్లా కేం ద్రాలతో పాటు,డివిజన్ కేంద్రాల్లోను కొత్త కోర్టులు ఏర్పడ్డయని అన్నా రు. ఈ కార్యక్రమం లో బార్ అసో సియేషన్ అధ్యక్షులు కంతి మోహ న్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూ రి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అ సిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దు ల్ హఫీజ్,న్యాయవాదులు రాజ్ మహ్మద్,జిల్లా వెంకటేశ్వర్లు, సోమ భూమేశ్వర్, ఏలేటి నరేందర్ రెడ్డి, ఏలేటి రామ్ రెడ్డి, బద్దం లక్ష్మా రెడ్డి, కట్టా నర్సా గౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, తెడ్డు ఆనంద్, రాంపల్లి జగన్, జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, గజేల్లి రామ్ దాస్, మన్నె గంగాధర్, గురి జెలా గోపి, కోలా అశోక్, ఉడుత ప్రశాంత్, ద్యావని సత్యనారాయ ణ,సామ అనిరుధ్ మరియు కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

# వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర వేదం/కోరుట్ల జూన్2:** వ్యవసాయ మార్కెట్ కమిటి మెట్ పల్లి కార్యాలయము నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ ప తాకావిష్కరణ చేసి కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో పాలక వర్గ సభ్యులు,వ్యాపారస్థ లు,హమాలి ,చాట కార్మికులు,కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# భారతీయ కళల వికాసంతోనే సమాజ శ్రేయస్సు

- అన్నమయ్య జయంతి వేడుకల్లో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ





హైదరాబాద్, జూన్ 02 (అక్షర వేదం) : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు దర్పణం పట్టే కళల వికాసంతో సమాజ శ్రేయస్సు దోహద పడతుందని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ పిలుపునిచ్చారు. అన్నమయ్య జయంతి వేడుకల్లో భాగంగా జైజవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు నిర్వహించారు. వారు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. అన్నమయ్య జయంతి సందర్భంగా సంగీత, నృత్యోత్సవాల చేపట్టి కళాకారులను, గురువులను ప్రోత్సహిస్తున్న జై జవాన్, జై కిసాన్, జైకళాకార్ సంస్థ అధ్యక్షుడు కె.వెంకటరమణరావు అభినందనీయులని కొనియాడారు. కళలు, కళాకారులను ప్రోత్సహించి భావితరాలకు అందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతూ కళల వికాసానికి తోడ్పడాలని కోరారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు అన్నమయ్య సంకీర్తనలకు అద్భుతమైన నృత్యాభినయంతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. నాట్య కళాభివృద్ధికి నాట్య గురువులు జక్కెడి ప్రసన్న రెడ్డి, బి.నికిత, అయితేపల్లి శ్వేత, రాచంరెడ్డి కీర్తి, ఎన్.ఛాయా చంద్రిక, సుధా కామేశ్వరి వేమూరి, గాజుల నర్మద, పెరిని రాజేందర్, వాణి చంద్ర, మల్లిపూడి మనిషా గుప్తా, కొండపల్లి నవ్య, బి.నిక్షిత లతో పాటు సంగీత గురువులు వెంకట ప్రమోద్ కుమార్, భవాని, కావురి నాగజ్యోతి, నెయవెల్లి విజయలక్ష్మి, నిమ్మగడ్డ కళ్యాణి, కొండపల్లి నవ్య, ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మునిరత్నం, ఇరముని శేఖర్, జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ సంస్థ ప్రతినిధులు లలిత కుమారి, వసుధ, మారుతీ వరుణ్, కళాకారులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

- విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం
- మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మాండ్లు
- రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం



అక్షర వేదం/రాయికల్ జూన్ 02: విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మాండ్లు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి,ఇంటర్మీడియట్, మెడిసిన్, ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు,ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి,"పోపా" సంఘాలను,దాతలు డా. చెన్న అనంతం,మచ్చ గంగాధర్, తాటిపాముల మల్లిఖార్జున్, దాసరి రామస్వామి,దాసరి కృష్ణహరి, మోర హన్మండ్లు,తుమ్మ సదశివ్,ఎలిగ్టెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎలిగ్టెటి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ. శ్రీపతి రాఘవులు,కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్,ఉపాధ్యక్షులు,పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్, పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్,పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యానా రాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

అక్షర వేదం/రాయికల్ జూన్ 02: రాయికల్ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా మరియు బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సాధనలో అమరులైనవారందరికి నివాళులు అర్పించి, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్ లో తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకక్షించడం జరిగింది. బి.ఆర్.యస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల ,పట్టణ కో ఆర్డినెటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ మారంపెల్లి రాణి , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ , మాజీ కౌన్సిలర్లు సాయి కుమార్, కన్నక మహేందర్ ,మాజీ ఎంపీపీ మహేశ్వర్ రావు, మహిళ విభాగం అధ్యక్షులు స్పందన సాగర్ రావు, మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,మాజీ ఎంపీటీసీ లు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్ , మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, నాయకులు శ్రీరాముల సత్యనారాయణ , ప్రశాంతరావు, రమాపతిరావు, ప్రసాద్,ఇంతియాజ్, రొట్టె శ్రీను, అంజన్న, సత్యం గౌడ్, అడేపు కృష్ణ, నరేష్, జలపతి రెడ్డి, అజ్జు ,హరీష్, లక్ష్మణ్, రఘు, వినోద, మహేష్, రాంచంద్రం, గంగారెడ్డి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక మీడియా స్పందనకు మున్సిపల్ కమిషనర్

- పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు



అక్షర వేదం/గద్వాల్ జూన్ 2: కొత్త కలెక్టరేట్ భవనం నుంచి జమ్మిచెడు వైపు ఉన్న ప్రధాన రహదారి పైన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పనిచేయకపోవడం వల్ల రాత్రిపూట అంధకారమైంది. ఈ సమస్యను ఆదివారం నాడు సోషల్ మీడియా ద్వారా ప్రజలు ప్రస్తావించగా, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించారు. సోమవారం ఉదయం మున్సిపాలిటీ ఎలక్ట్రికల్ విభాగంలోని హనుమంతు ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను సరిచేయడమైనది. ఈ చర్యలు కమిషనర్ నిరంతర ప్రజాసేవ భావనకు ప్రతీకగా నిలిచాయి.పట్టణ ప్రజలు ఈ వేగవంతమైన స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ కమిషనర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ చర్యలపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి

## ఎంపీ.మల్లు రవిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ద్యారపోగు వెంకటేష్

అక్షర వేదం/వనపర్తి/జూన్ 02: వనపర్తి ఎమ్మెల్యే,తూడి.మేఘా రెడ్డి, సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్.మల్లు రవి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో,ఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ గాంధీభవన్ లో నూతన క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లు రవి సోమవారం వనపర్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గరికి వచ్చిన సందర్భంగా వనపర్తి తూడి మేఘారెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర వేదం/కోరుట్ల జూన్ 2:జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్ర పటానికి పూల మాలవేసి, టెం కాయ కొట్టిన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృ త్వంలో బోధన మరియు బోధనేత ర సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సంద ర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పిం చారు.అనంతరం "జై తెలంగాణ - జై జై తెలంగాణ"బీ తెలంగాణ అమ ర వీరులకు జోహార్ జోహార్ " అం టూ నినాదాలు చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం తో మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అ న్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధికి సహకరించాలని ఆయన పిలు పునిచ్చారు.అనంతరం స్వీట్ల పం పిణీ కార్యక్రమం జరిగింది. ఈ వే డుకల కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తోంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రా జేందర్,కామర్స్ హెచ్ ఓ డి మనో జ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గ ట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్త య్య, బోధనేతర సిబ్బంది లక్ష్మీ నా రాయణ, బాబు, శ్రీనివాస్, లక్ష్మి, లింగం తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు



అక్షర వేదం/మల్దకల్, , జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మల్దకల్ తహసీల్దార్ కార్యాలయం అంగరంగ వైభవంగా నిర్వహించింది. వేడుకల సందర్భంగా తహసీల్దార్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర అభివృద్ధికి తమ కృషిని అంకితమిస్తూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పత్రి, పచ్చటి ఆకులతో, త్రివర్ణ పతాకాలతో సుందరంగా అలంకరించిన కార్యాలయ ప్రాంగణం సందడి వాతావరణాన్ని తలపించింది. జెండా ఆవిష్కరణ సమయంలో గాలిలోకి పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు వేడుకలకు మరింత అందం జత చేశాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి సేవలను గుర్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో భాగమయ్యారు



# వనపర్తిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

అక్షర వేదం/వనపర్తి/జూన్ 02: రాష్ట్రంలోని పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగారి ప్రీతం అన్నారు.సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిథి ముందుగా ఆదర్శ సురభి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు.అనంతరం వారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరించారు.రాష్ట్రంలోని పేద, బడుగు,బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులకు,తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్,జిల్లా సంక్షేమ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ,జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక,గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్,ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అక్షర వేదం/వనపర్తి/జూన్ 02:** అమరవీరుల త్యాగాలు,సోనియా గాంధీ సహకారంతోనే స్వరాష్ట్ర కలనూ సాదించుకున్నాం.ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేర్చినప్పుడే ప్రతి ఇంటా సంతోషం చూసినప్పుడే ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి , ఎమ్మెల్యే,రాజేష్ రెడ్డి సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని చిన్నారెడ్డి అన్నారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తై పన్నెండో సంవత్సరంలో అడుగు పెడుతోందన్నారు.రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను విస్మరించిందని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు.నాడు ఏఐసీసీ నేత సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర కలనూ సహకారం చేస్తే పార్టీకీ నష్టం కలుగుతుందని తెలిసిన ప్రజలందరీ ఆకాంక్షకు తొలి ప్రాధాన్యతనీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళలనూ సహకారం చేసిందని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అమరవీరుల ఆశయాలనూ సాధిస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని అన్నారు. తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం1:పేదల సంక్షేమం 2:సమగ్ర పాలసీల రూపకల్పన 3: ప్రపంచ స్థాయి అభివృద్ధి 4: పారదర్శక సూ పరిపాలన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు,నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని చిన్నారెడ్డి తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా క్యాంటీన్,పెట్రోల్ బంకుల నిర్వహణ,సౌర శక్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ విద్యా,వైద్యం,పారిశ్రామిక రంగం,సంక్షేమం,అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులకు చిన్నారెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో,నాగర్ కర్నూల్ జిల్లా



అధికారులు,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, గోపాల్ పేట్ సింగల్ విండో అధ్యక్షుడు రఘు,వనపర్తి మండల్ ఎన్.ఎస్.యు.ఐ.అధ్యక్షులు ఎత్తం చరణ్,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ప్రాణ ఫలం తెలంగాణ అవతరణ

**• నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం**



**అక్షర వేదం/రాయికల్ జూన్ 02:** రాయికల్ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా మరియు బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సాధనలో అమరులైనవారందరికి నివాళులు అర్పించి, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్ లో తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల %డ% పట్టణ కో ఆర్డినెటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ మారంపెల్లి రాణి , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ , మాజీ కౌన్సిలర్లు సాయి కుమార్, కన్నక మహేందర్ ,మాజీ ఎంపీపీ మహేశ్వర్ రావు, మహిళ విభాగం అధ్యక్షులు స్పందన సాగర్ రావు, మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,మాజీ ఎంపీటీసీ లు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్ , మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, నాయకులు శ్రీరాముల సత్యనారాయణ , ప్రశాంతరావు, రమాపతిరావు, ప్రసాద్,ఇంతియాజ్, రొట్టె శ్రీను, అంజన్న, సత్యం గౌడ్, అడేపు కృష్ణ, నరేష్, జలపతి రెడ్డి, అజ్జు ,హరీష్, లక్ష్మణ్, రఘు, వినోద, మహేష్, రాంచంద్రం, గంగారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**• పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డీ.సీ.సీ.బీ.అధ్యక్షులు**



**అక్షర వేదం/వనపర్తి/జూన్ 02:** వనపర్తి మండలం పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో సోమవారం నిర్వహించిన గ్రామ దేవతల ఉత్సవాల్లో నాగర్ కర్నూల్,కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలంగాణ ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్.మల్లు రవి,వనపర్తి తూడి.మేఘారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , డీసీసీబీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మొదటగా పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి నాభిశిల ప్రతిష్ఠ ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కడుకుంట్ల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసిన ఎమ్మెల్యే గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి,శంకర్ నాయక్,మండల అధ్యక్షుడు రవి కిరణ్,జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మణిగిల్ల తిరుపతిరెడ్డి,యాపర్ల రాంరెడ్డి,గుమ్మడం వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు నివాళులు అర్పిస్తూ జెండా ఆవిష్కరణ

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 2 :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం. జై తెలంగాణ ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. అంతేకాదు, అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు, అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం అజరామరం, వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు. నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి" విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు.తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ,ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు. అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం. విలువైన ప్రాణాలర్పించిన, అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలి.



# రెవెన్యూ సదస్సులపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**అక్షర వేదం/భూపాలపల్లి, మే 2:** రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జూన్ 3వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణకు మండల వారిగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, సదస్సులపై అన్ని మండలాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భూ సంబంధించిన అంశాలలో ప్రజలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజల సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, పట్టాదారుల రికార్డులు, జనరల్ రెవెన్యూ పనితీరు మొదలైన అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని సమీక్షించాలని తెలిపారు. అధికారులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని ప్రజలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఈ సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి సదస్సులో వచ్చిన అభ్యర్థనలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పక్కా రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పక్కాగా రిజిస్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ముందస్తుగా టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, మండలాల తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మల్దకల్‌లో రేపటి నుంచి గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**అక్షర వేదం/మల్దకల్, , జూన్ 2:** మల్దకల్ మండల పరిధిలో గ్రామ రెవెన్యూ సదస్సులు రేపటినుంచి (జూన్ 3, 2025) అన్ని గ్రామ పంచాయతీల్లో జరగనున్నట్లు మండల తహసీల్దార్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ సదస్సుల ఉద్దేశ్యం గ్రామ స్థాయిలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, పరిష్కారం కల్పించడమే.**సదస్సుల్లో చర్చకు వచ్చే ప్రధాన అంశాలు:** భూ భారతి పోర్టల్ లో నమోదిత సమస్యల పరిష్కారం భూ హక్కుల వారసత్వ నమోదులుమ్యూటేషన్, 1–బి , అడంగల్ తదితర పత్రాల సవరణభూ వివాదాల పరిష్కారంపౌరులకు భూ సంబంధిత సేవలపై అవగాహన కల్పించడంఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ గారు, మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొంటారని సమాచారం.గ్రామస్తులు తమ భూ పత్రాలు, ఆధారాలు (పాస్ బుక్, ఆధార్, ధరణి డాక్యుమెంట్స్ మొదలైనవి) తీసుకుని హాజరు కావాలని రెవెన్యూ శాఖ సూచించింది.సదస్సు ద్వారా గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారానికి దారితీసే అవకాశం ఉంది. అందుకే ప్రతి ఒక్కరు దీన్ని వినియోగించుకోవాలని కోరడమైనది

# ఇంటి పైకి దూసుకొచ్చిన కారు ప్రమాదంలో వృద్ధుడు వృద్ధురాలు మృతి



**అక్షర వేదం/కాటారం, మే 2:** మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది ఘటన జరిగిన స్థలంలో స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కాళేశ్వరం వెళ్లి తిరుగు ప్రయాణంలో గంగారం ఊరిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది TS11ES 6011 గల కారులో ఉన్నవారు తాగిన మత్తులో డ్రైవింగ్ చేస్తూ వీరి పైకి దూసుకెళ్ళన ప్రమాదంలో మరపాక మందునమ్మ (80) అక్కడికక్కడే మరణించింది నీలాల బాలయ్య (65)తీవ్ర గాయాలు కాగా హాస్పిటల్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు నీలాల మల్లయ్య తో మరో బాలుడు దానియేలు (7) ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి నీలాల మల్లయ్యను వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ తరలించారు బాలుడికి చేయి విరిగింది కారులో ఉన్న 4గురు వ్యక్తులలో ముగ్గురు పారిపోగా ఒక్కరు చిక్కితే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 2:** మహాముత్తారం మండలంలో ని ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర, ఆవిర్భవ, దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన, మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి. ఈరోజు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు,మహా ముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించడం, జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ,రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను, స్మరించుకున్నారు. ఏళ్లకెళ్ళకు లకు సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న, కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, రాజకీయ పార్టీల నాయకులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు, అనుగుణంగా తెలంగాణతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారు అన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎక్స్ జెడ్ పి టి సి, లింగమళ్ళ శారద దుర్గయ్య, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జాటోత్ వంశిరాజ్, కాలేశ్వర దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మహా ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.





# నూతన ఎస్‌పిఎమ్ బాధ్యతల స్వీకరణ

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 2 :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉప తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ గా బుర్రి శ్రీనివాస్, సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నందుకు, చాలా సంతోషంగా ఉందన్నారు. సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ప్రతి ఇంటికీ పోస్టాఫీసు పథకాలను చేరవేసేలా కృషిచేస్తానని తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, రికవరింగ్ డిపాజిట్,సుకన్య,ఆర్ పి ఎల్ ఐ వంటి మొదలగు పథకాలను, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. యస్ పి యం రమేష్ , మెయిల్ ఓవర్సీస్ సత్యం, శంకర్, సీనియర్ బిపియం చెరుకు సురేష్ రెడ్డి మరియు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు

**- మండల తహసీల్దార్ దండు శ్రీనివాస్**

**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 2:** మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తేదీ :03.06.2025 రోజు నుండి 17.06.2025 వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని భూ సమస్యలపై రెవెన్యూ సరస్సులు నిర్వహించబడుతుందని మహా ముత్తారం మండల తహసిల్దార్ ప్రజలకు తెలియజేయడమైనది. మండల ప్రజలందరూ ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొని వారికున్న భూ సమస్యలను, పరిష్కరించుకోవాలని వారు కోరారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి సందీప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్టు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి జూన్ 2:** జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపిఎస్ ఉండవల్లి మండలం పుల్లూరు టోల్గేట్ వద్ద ఏర్పాటు చేయబడ్డ బక్రీద్ చెక్ పోస్ట్ ను రాత్రి 08:00 గంటలకు ఆకస్మిక తనిఖీలు చేశారు.అందులో భాగంగా సిబ్బంది నిర్వహించే వాహన తనిఖీ లను , వాహనాల ఎంట్రీ రికార్డ్ లను పరిశీలించారు, చెక్ పోస్ట్ లో గల సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ - - - 24/7 బక్రీద్ చెక్ పోస్ట్ ను గత వారం...10 రోజుల నుండి నిర్వహిస్తూనము అని తెలిపారు. తనిఖీల్లో సరైన కాగితాలు ఉన్న రైతులకు సంబంధించిన లేదా వ్యవసాయ కి సంబంధించిన పశువులను రవాణాకు ఆటంకం కలిగించకుండా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.చెక్పోస్ట్ వద్ద ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఇతర డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ యంత్రాంగామంతా సమన్వయముతో విధులు నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. ఎస్పీ వెంట డి. ఎస్పీ మొగిలయ్య , ఆలంపూర్ సీఐ రవి బాబు, ఎస్సై మహేశ్ తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ

**అక్షర వేదం/భూపాలపల్లి, మే 2:** నియోజకర్గానికి ఎన్ని నిధులైనా ఇస్తామని, ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటి హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆర్ అండ్ బి ద్వారా 120 కొట్లతో రహదారి పనులు, కమ్యూనిటి హాల్స్ ఇచ్చామని, 5 కోట్లతో చెల్పూర్ వద్ద బస్ స్టాండ్, అన్ని రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గణపురం వద్ద 40 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. మంగళవారం నుండి జరుగనున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వర్గీకరణ 30 సంవత్సరాలు నుండి జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్మానాన్ని అమలు చేయడానికి ఏ,బి,సి,డి వర్గీకరణ చేసినట్లు తెలిపారు. బిసి వర్గాలకు 48 శాతం రిజర్వేషన్స్ కల్పించనున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3046 ఇందిరమ్మ ఇండ్లు, సాయంపేట మండలానికి 454 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్ల పల్లి మండలాల్లోని 211 మహిళా



సంఘాలకు 16.50 కోట్లు, మున్సిపల్ పరిధిలోని 12 సంఘాలకు 2 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో వ్యాపారాలు నిర్వహించి మహిళలు పారిశ్రామిక వేతలుగా ఎదగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడించిందని ఈ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సన్నర కాలంలో దాదాపు 58 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. 4వేల కోట్ల రూపాయలతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోలు ఉచితంగా చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని పేదోళ్ళు కడుపునిండా అన్నం తింటున్నారని అన్నారు. డిబియం 38 ద్వారా బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 14 కోట్లతో ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలకు మూడవ అంతస్థు, అలాగే 203 వైద్యులు, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని, మీ నమ్మకాన్ని వమ్ము చేయక నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందిర మహిళ శక్తి, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, మహిళల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టిన తెలిపారు. నిరుపేదలను ప్రామాణికంగా తీసుకొని పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరిగినట్లు తెలిపారు. అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారుల ద్వారా లబ్ధిదారుల విచారణ నిర్వహించి ఎంపీడీవోల ద్వారా నుండి తనకు జాబితా వచ్చిందని అట్టి జాబితా ఆధారంగా తీసుకొని నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని కోసం అవసరమైన వారు బ్యాంకు లింకేజీ రుణాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడీ లోకీలాల్, డిఆర్డిఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చిట్యాల, రేగొండ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య, గణపురం సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 2 :** మండలంలో ని ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర, ఆవిర్భవ, దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన, మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి. ఈరోజు ఐటీ పరిశ్రమల దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు,మహా ముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఎగరవేసి ఘనంగా, నిర్వహించడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ,రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న, కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, రాజకీయ పార్టీల నాయకులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు, అనుగుణంగా తెలంగాణతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి



ఉంటుందని వారు అన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎక్స్ జెడ్ పి టి సి, లింగమళ్ళ శారద దుర్గయ్య, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జాటోత్ వంశిరాజ్, కాలేశ్వర దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మహా ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, గడ్డం లింగయ్య,చిడం బాబు, తాటి పోచయ్య, చకినాల రాజు, మార్క వెంకటేశ్వర్లు,లింగమల్ల సడవలి, మాజీ వార్డు మెంబర్లు రామ టెంకి ప్రసాద్, దామరకుంట తిరుపతి,యువజన కాంగ్రెస్ నాయకులు రజాకర్, కొండ గొర్ల అశోక్, శ్రీపతి శ్రీనివాస్, బానేష్. తదితరులు పాల్గొన్నారు.

# కళ్ల ముందే నీళ్లు దోచుకుపోయే ప్రయత్నం చేస్తుండ్లు...

- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంకనే దయనీయ పరిస్థితులు
- కాంగ్రెస్ నీతిని గడపగడపకు చెప్పాల్సిన బాధ్యత మనదే
- పెద్దపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**అక్షర వేదం/పెద్దపల్లి:** నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఆనాడు ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈనాడు మన కళ్ల ముందు నుంచే నీళ్లు దోచుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారని పెద్దపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన జాతీయ జెండా ను మరియు భీఆర్ఎస్ పార్టీ పతకాన్ని ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ఆంధ్రా సీఎం చంద్రబాబు నాయకుడు తెలంగాణ ప్రాంతంలోని నీళ్లను తరలించుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏమీ మాట్లాడకుండా మన హక్కులను కాలరాస్తూ మన అవసరాలను పక్క రాష్ట్రానికి ఇవ్వడం దుర్మార్గమని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ఆవిర్భావం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందనే విషయం యావత్తు ప్రపంచానికి తెలుసునని అన్నారు. ఆనాడు పదేళ్ల కాలంలో సీఎంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిపారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణాలోని తెలంగాణ నాయకులపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతో పాటు హక్కులు పరిరక్షించాలని, ఆకలి తీర్చాలని ఉద్యమాలు చేయడం బాధాకరమన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు




చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం పెయిల్ అయిందని అంటున్నారని కానీ తాను ఇటీవల చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని బూర్గుగూడెం వెళ్లితే అక్కడ మిషన్ భగీరథ నీళ్లు తప్ప వేరే నీళ్లు లేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు కళు న్న కబోదులని అందుకే అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగట్టాలని, గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ నీతి చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీశ్రేణులపై ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. **మోసోయినమని ప్రజలు గ్రహించిండ్లు...దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే...** కాంగ్రెస్ మోసపూరిత మాటలతో మోసపోయామని తెలంగాణ ప్రజలు గ్రహించిండ్లని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 14ఏండ్ల కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాన తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అంటూ చేసిన ఆమరణ దీక్షతోనే తెలంగాణ వచ్చిందన్నారు. రాష్ట్ర సాధకుడిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదేండ్లు పాలన చేసిన కేసీఆర్ రాష్ట్రాన్నిదేశంలోనే అగ్రగామిగా నిలిపారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దారని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకిస్తున్న ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనకు వచ్చారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైతం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కేసీఆర్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో సంక్షేమ పథకాల అమలును వివరించాలని, అలాగే కాంగ్రెస్ పాలనతో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వివరించాలని ఆయన పిలుపుపిచ్చారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

● వాల్మీకి ఆవాస విద్యార్థులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి



**అక్షర వేదం/జగిత్యాల:** చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్ణశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్‌తో నగరానికి వెలుగులు: ఎమ్మెల్యే

● నగర సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం: రాజ్ ఠాకూర్



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 02:** గోదావరిఖని పట్టణంలో రూ.2 కోట్ల టియుఎఫ్ఐడి నిధులతో సెంట్రల్ లైటింగ్, స్ట్రీట్ లైట్స్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సోమవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులు, వంతెనలు, ముఖ్య కూడళ్లలో మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల సహకారంతో రామగుండం నియోజవర్గం అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జె అరుణశ్రీ, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్యాంప్ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 02:** గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోందని, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# విద్యుత్ కాంతులతో నగరం మురిసిపోతుంది...!

● అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**అక్షరవేదం, గోదావరిఖని: జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాల గల అమరవీరుల స్థూపానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, ఏసిపి మడత రమేష్ తదితరులు పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. అమరుల త్యాగాలతో నిర్మించిన తెలంగాణను అభివృద్ధి వైపు వయరించేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పనిచేస్తుందని నగర అభివృద్ధిలో కూడళ్ల సుందరీకరణ, విద్యుత్ కాంతులు వెదజల్లేలా ప్రణాళికలు వేగవంతం చేశామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పెర్కోన్నారు. నగరంలో విద్యుత్ కాంతులు ప్రజలను ఆకట్టుకున్నాయి.



# నగర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

● ఒక మార్పు అభివృద్ధికి మలుపు విజయవంతం చేయండి: అడిషనల్ కలెక్టర్ జే అరుణశ్రీ



**అక్షర వేదం/గోదావరిఖని: జూన్ 02:** ఎందరో త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్, కమిషనర్ జె అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర అభివృద్ధి, సంక్షేమే ధ్యేయంగా "ఒక మార్పు - అభివృద్ధికి మలుపు " అనే నినాదంతో జూన్ 2నుండి సెప్టెంబర్ 10వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయయనున్నట్లు తెలిపారు. ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రదానంగా పారిశుద్ధ్య నిర్వహణ తో పాటు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించనున్నన్నట్లు తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా చేపట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి, మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆ తరువాత పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి మున్సిపల్ టి జంక్షన్ మీదుగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా వరకు స్వశక్తి సంఘాల మహిళలు, ఆర్ పిలు , మున్సిపల్ అధికారులు సిబ్బంది ర్యాలీ గా తరలివెళ్ళి అమరవీరుల స్తూపం కూడలి చుట్టూ మానవ హారం గా ఏర్పడ్డారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి వారితో గోదావరి ప్రదాన చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ " తో పాటు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ.సి.పి. శ్రీహరి , ఆర్ ఓ ఆంజనేయులు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్ , ఎ ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక , నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఆర్జీ1లో కోలాహలంగా తెలంగాణ సంబరాలు..

● తెలంగాణ అమరుల త్యాగాలు స్మరించుకోవాలి..

● సింగరేణియులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన జిఎం







**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో జిఎం ఆఫీసు లో సోమవారం జిఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటానికి, ప్రొఫెసర్ జయ శంకర్ సార్, అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో కోలాహలంగా నిర్వహించారు. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద జెండా ఊపి తెలంగాణ రన్ ప్రారంభించారు. సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకొన్నాయి. అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హొరెత్తించారు. అనంతరం జిఎం ఆఫీసు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జిఎం, అధికారులు యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని తెలిపారు. ఈ తెలంగాణను మన వంతు అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గోన్నారు.





# ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**అక్షర వేదం/మంథని: జూన్ 2:** మంథని పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీవో సురేష్,ఆఫీస్ సిబ్బందితో కలిసి పథకావిష్కరణ చేసి ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



**అక్షర వేదం/మంథని:జూన్ 2:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రోజున ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు, ఎక్సరే టెక్నీషియన్స్,ల్యాబ్ టెక్నీషియన్,ఆపరేషన్ థియేటర్స్ టెక్నీషియన్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# విశ్వకర్మ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే జిల్లా బ్యాంకు అధికారులు!

**- బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మండిపాటు**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్2:** అయిజ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్దకు వెళ్లిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి విశ్వకర్మ యోజన లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం అయిన విశ్వకర్మ యోజన ద్వారా దేశంలోని 18 కుల వృత్తుల వారు లబ్ధి పొందాల్సిన పరిస్థితుల్లో, గద్వాల జిల్లా బ్యాంకులు నిర్లక్ష్యంతో వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి", అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యాంశాలు:6 నెలలుగా ట్రైనింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులకు ఇప్పటివరకు బ్యాంకు నుండి లోన్ సంబంధిత సమాచారం రాలేదని ఆరోపణ.జిల్లా కేంద్రం నుండి బ్రాంచ్‌లకు లిస్టులు పంపకపోవడం వల్ల లబ్ధిదారులు కుదిపి పోతున్న పరిస్థితి.గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లాగిన్‌ల ద్వారా పంపినా కూడా బ్యాంకుల నుంచి స్పందన లేకపోవడం విచారకరం.లక్ష - మూడు లక్షల వరకు రుణాలు అందితే, లబ్ధిదారుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అభిప్రాయం. బీజేపీ డిమాండ్:భారతీయ జనతా పార్టీ తరపున రామచంద్రారెడ్డి డిమాండ్ చేస్తూ, బ్యాంకులు తక్షణమే తమ విధానాలను సవరించకపోతే వేలాది లబ్ధిదారులను జిల్లా కేంద్రానికి తీసుకొచ్చి పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం. బాధ్యత వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలి" అనిహెచ్చరించారు. నేతలు పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, లక్ష్మణాచారి, రఘు, వినోద్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ ఆచారిలు పాల్గొన్నారు.